విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
శుక్రవారం 23 ఆగస్టు 2024 | 8 పేజీలు

శ్రీవారి సేవలో మెగాస్టార్ చిరంజీవి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి దర్శించు కున్నారు గురువారం ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవైన సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగ ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి చిరంజీవిని పట్టువస్త్రంతో సత్కరిం చారు. చిరు జన్మదినం సందర్భంగా స్వామి వారి సేవలో పాల్గొన టం విశేషం. ఆలయం వెలుపల వచ్చిన చిరంజీవిని చూసేందుకు భారీ స్థాయిలో అభిమానులు ఎగబడ్డారు. ఆయనతో ఫోటోలు దిగేం దుకు భక్తులు, అభిమానులు ఆసక్తి చూపారు.

సఫాయి కర్మచారీల సేవలు

వెల కట్టలేనివి

– వారిని గౌరవప్రదంగా చూడాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సఫాయి కర్మచారీల సేవలు అమూల్యమైనవని, వెల కట్టలేనివని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురు వారం జిల్లా మాన్యువల్ స్కావెంజర్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి నిర్వహించారు.

2

పండుగ వాతావరణంలో...

గ్రామసభలు

- ఉపాధిహామీ పనులపై అవగాహన కల్పించాలి
- గ్రామ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర- తిరుపతి సిటీ:

జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో శుక్రవారం గ్రామ సభలను విజయవతంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని, సదరు గ్రామ సభలో స్వర్ణ గ్రామంగా తయారవడానికి గ్రామ విజన్ డాక్యుమెంట్ తయారు చేయాలని, పండుగ వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులతో గురువారం సమీక్ష నిర్వహించారు.

2

ఇసుక అక్రమ రవాణా కట్టడికి చర్యలు

- జిల్లాలో 3 డిపోలలో 1,84,519 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో కలదు : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో 3 డిపోలలో 1,84,519 మెట్రిక్ టన్నుల ఇసుక ప్రస్తుతం అందుబాటులో కలదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం జిల్లా సచివాలయం సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలుతో కలిసి ఇసుక విధానంకు సంబందించిన విలేఖరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ ధరకు ఇసుకను ప్రజలకు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఇందుకు సంబంధించి జిల్లాలో రవాణా శాఖ, మైన్స్, సంబ ంధిత శాఖ అధికారులతో ఏర్పాటైన కమిటీ స్థిరమైన రవాణా ఛార్జీలతో కలిసి

2

పాపం పసిపాప

విశాలాంధ్ర–నాయుడుపేట: మనిషి అంతరిక్షంకు వెళ్లి తిరిగి వచ్చే ఈరోజులలో కూడా మనిషి ఆలోచనలు, రోజురోజుకీ పాతాళానికి దిగజారి పోతున్నాయి. నాగరికత తెలిసిన మనిషి మానవ త్వం మరిచిపోతున్నాడు.

2

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి పట్టణం పరిధి రోజు రోజుకీ పెరుగుతోంది. శ్రీకాళహస్తీశ్వరాలయం వలన వివిధ రాష్ట్రాల భక్తులు ఇక్కడికి వస్తున్నారు. దీంతో వివిధ రకాల వ్యాపారాలు బాగా జరుగు తున్నాయి. అయితే అందుకు తగిన మౌలిక సదుపాయాలు లేవు. పట్టణంలోని ప్రధాన రోడ్లు వెడల్పు తక్కువ. రెండువైపులా వ్యాపారుల ఆక్రమణల వల్ల రోడ్లు మరింత ఇరుకుగా తయార య్యాయి.

ట్రాఫిక్ నిబంధనలు సరే...

ఆక్రమణల తొలగింపేదీ...?

- అవగాహన లేని సెక్యూరిటీ గార్డులు
- ద్విచక్ర వాహనదారులకు మినహాయింపు ఇవ్వండి

2లో

మ్యుటేషన్ పేరుతో ...

పేదల భూములు మటాష్

- కంప్యూటర్ ఆపరేటర్ చేతివాటంతో రెవెన్యూ రికార్డులు తారుమారు
- లబోదిబో అంటున్న పట్టాదారులు
- దళిత వీఆర్ఓలతో వైసీపీ ఆట

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండలంలో వైసీపీ స్వా(భూ) ముల రెవెన్యూ లీలలు బట్టబయల య్యాయి. ముటేషన్ పేరుతో పేదల భూములు పెద్దల పరం కావడానికి రెడ్డి సమాజిక వర్గానికి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ యొక్క మాయాజాల మేనని తేటతెల్లమవుతోంది. వివరాల్లోకి వెళ్తే గత వైసిపి పాలనలో ఏర్పేడు మండల రెవెన్యూ కార్యాల యంలో పనిచేస్తున్న ఓ కంప్యూటర్ ఆపరేటర్ వైసిపి నాయ కుల ఆదేశాలతో ఇష్టారాజ్యాంగా దళిత సామాజిక వర్గానికి చెందిన వీఆర్వోలను బెదిరించి, భయపెట్టి ముటేషన్ల పేరుతో ఒకరి భూములను మరొకరికి ఆన్‌లైన్‌లో రికార్డులు మార్చ డం గురువారం నియోజకవర్గంలో వెలుగు చూసింది. ఈ వింత వికృత చేష్టలతో అనుభవదారులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు ఉన్నవారు లబో దిబోమంటున్నారు. వైసిపి పాల నలో ఏర్పేడు మండలంలోని భూముల న్నింటిని ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన, అప్పటి వైసీపీ నేతలకు బంధువు కావడం తో ఓ విఆర్ఏ వైసిపి నాయకుల అండతో, తన కంప్యూటర్ నైపుణ్య బలంతో రెవెన్యూ కార్యాలయంలోని కంప్యూటర్ రికార్డులు తారుమారు చేసి నిజమైన

2

గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి) కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు గ్రామాల్లో విద్య, వైద్యం, తాగునీరు, విద్యుత్, ఒక గ్రామం నుండి మరో గ్రామానికి, గ్రామం నుండి మండలాన్ని కలిపే అనుసంధానం చేసే రహదార్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఘణ, ద్రవ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించి విజన్ డాక్యుమెంట్ తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. అందరు ప్రజా ప్రతినిధులు ఈగ్రామ సభల్లో పాల్గొనేలా చూడాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయ వంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడే రీతిలో ఈగ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. గ్రామ సభల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పక పాటించాలని అన్నారు. ముఖ్యంగా ఉపాధిహామీ పథకం అమలుకు సంబంధించి మంజూరైన పనులు, కొత్త పనుల గుర్తింపు, సామాజిక తనిఖీపై గ్రామ సభల ద్వారా ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించాలని చెప్పారు. అంతేగాక గ్రామాల్లో నూరు శాతం కనీస సేవలు కల్పించడం, ఫామ్ పాండ్ల నిర్మాణం, ఉద్యానవన, పట్టు పరిశ్రమలకు తోడ్పాటు అందించడం, పశు షెడ్ల నిర్మాణం వంటి వాటిపై కూడా చర్చించి వాటి కల్పనపై దృష్టి సారించాలని అన్నారు.ప్రతి గృహానికి కనీస అవసరాలు కొళాయి కనెక్షన్, గ్యాస్, మరుగుదొడ్డు, గ్రామ అవసరాలు, రోడ్ కనెక్టివిటీ, విలేజ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, నరేగా అంశాలపై చర్చించాలని, దీని ద్వారా గ్రామ విజన్ డాక్యుమెంట్ తయారు అవుతుందని తెలిపారు. మొదటగా ప్రతి ఇంటికి కనీస వసతులైన రక్షిత మంచినీటి కొళాయి కనెక్షన్, ఎల్ పి జి గ్యాస్, కరెంట్ కనెక్షన్, మరుగుదొడ్లు ఉండేలా, రెండవ అంశం గ్రామానికి సంబంధించి డ్రైనేజీ, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏర్పాటు ఉండేలా మూడవ అంశం ఇన్ఫ్రాస్ట్రక్చర్, అంతర్గత రోడ్లు, ఆసుపత్రి, పాఠశాల ఏర్పాటు, ఫారం పాండ్లు, పశువులకు షెడ్, పశు సంపద, ఉద్యాన వన పంటల సాగు, నాలుగవ అంశంగా సమీప గ్రామాలకు కనెక్టివిటీ, ఐదవ అంశంగా నరేగా కింద చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు వంటి అంశాలు గ్రామ సభలో చర్చించాలి. ప్రతి గ్రామాన్ని స్వర్ణ గ్రామంగా మార్చేందుకు ప్రతిపాదనలు గ్రామ సభలో చర్చించి ప్రణాళికలు ఆమోదించాలనీ, తదనుగుణంగా సదరు ఫోటోలు, గ్రామ సభల రిజల్యూషన్లను సంబంధిత వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారిణి సుశీల దేవి, డిప్యూటీ సీఈఓ ఆది శేషా రెడ్డి, పీడీ డ్వామా శ్రీనివాస ప్రసాద్, డీఎం హెచ్ఓ శ్రీహరి, ఆర్డీఓ లు నిషాంత్ రెడ్డి, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల కట్టలేనివి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సఫాయి కర్మచారీలను గౌరవ ప్రదంగా చూడాలని, వారికి సంబంధం చిన పథకాలు వారికి సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా సాంఘిక సంక్షే, సాధికార అధికారి చెన్నయ్య మాట్లాడుతూ గతంలో నేషనల్ సఫాయి కర్మచారి కమిషన్ ఛైర్మన్, సభ్యులు జిల్లాను సందర్శించి సమీక్ష నిర్వహించారని తెలిపారు. తిరుపతి నగరంలో మాన్ హోల్ శుభ్రపరిచే క్రమంలో చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం అందించినట్లు చెప్పారు. మ్యాన్యువల్ స్కావెంజర్ ఇన్ ఇన్ శానిటరీ స్కేవెంజింగ్ పనులలో చేస్తున్నారా అని సర్వే అన్ని మండలాల ఎంపీడీఓల ద్వారా చేపట్టగా అలాంటి వారు ఎవరు లేరని గుర్తించినట్లు చెప్పారు. సభ్యులు చంద్రశేఖర్, ప్రభాకర్ రావు వివరిస్తూ థియేటర్లలో, రైల్వేలలో మున్సిపల్ పరిధిలో సఫాయి కర్మచారి పనులు చేపట్టే వారికి సరియైన యూనిఫామ్, మహిళలు దుస్తులు మార్చుకునే ఏర్పాటు అంశాలపై సదుపాయాలు కల్పించాలని, వాటిపై దృష్టి సారించాలని కోరారు. మున్సిపల్ పరిధిలో గ్లౌజ్, షూ యూనిఫామ్ తదితర అంశాలు కార్మికులకు అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం పథకాలైన ఎన్ఎస్కేఎఫ్డీసీ సబ్సిడీ లోన్లను అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, అదనపు ఎస్పీలు వెంకట్రావు, రాజేంద్ర, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు.

పాపం పసిపాప

(మొదటి పేజీ తరువాయి) తిరుపతి జిల్లా నాయుడు పేట సర్కిల్ పరిధిలో గురువారం తెల్ల వారుజామున జరిగిన ఓ యదార్థ సంఘటన సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉంది. అప్పుడే పుట్టిన ఆడ శిశువుని ఓజిలి మండలం, జోషులవారి కండ్రిగ గ్రామ సమీపంలో, నాయుడుపేట- వెంకటగిరి జాతీయ రహదారి పక్కనే ఉన్న ఓ మైలురాయి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఆడబిడ్డ పుట్టింది అని వదిలించుకోవాలని చూశారో, ఏ అనాగరిక చర్యకు ప్రతిఫలంగా పుట్టినబిడ్డో పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. ఆ దారి వెంబడి తెల్లవారుజామున వెళుతున్న స్థానికులు పసిబిడ్డ ఏడుపులు విని అక్కడికి వెళ్లి చూడగా, అప్పుడే పుట్టిన ఆడశిశువు గుడ్డలోచుట్టి రోడ్డుపక్కనే కనబడ డంతో అవాక్కయ్యారు. వెంటనే ఆపసికందుని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రకళ ఆ పసికందుకు పరీక్షలు చేసి ఆరోగ్యంగా ఉన్నట్లు తెలియజేశారు. పసికందును వదిలిన స్థలం ఓజిలి మండలపరిధి కావడంతో ఓజిలి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశారు. పసికందుని ఐసిడిఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరి తిరుపతి చైల్డ్ కేర్ సెంటర్‌కు తరలించనునట్లు తెలియజేశారు.

పేదల భూములు మటాష్

(మొదటి పేజీ తరువాయి) పేదలకు తీరని అన్యాయం చేశారని సమాచారం. తాజాగా వెలుగు చూసిన ఏర్పేడు మండలంలోని మునిలిపేడు ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన వారి భూములను రాత్రికి రాత్రి రికార్డులను ఓ దళిత వీఆర్వోను బెదిరింపులకు గురి చేసి తారుమారు చేశారని సమాచారం. అయితే అప్పటి వైసీపీ సానుభూతిపరులైన ఆర్ఐ సంతకాలు లేకుండా దళిత వీఆర్వోను దబాయించి పేదలైన ఎరుకుల సామాజిక వర్గానికి చెందిన భూముల రికార్డులను తారుమారు చేశారు. వారు బ్యాంక్‌లో రుణం తీసుకోవడానికి వెళ్లి రికార్డులు చూసి తమ పేర్లు లేకపోవడంతో లబోదిబో అంటూ ఏర్పేడు రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి విచారిస్తే వాస్తవాలు వెలుగు చూశాయి. ఈ రెవెన్యూ రికార్డుల తారుమారులో కంప్యూటర్ ఆపరేటర్ పాత్రే కీలకమని తెలిసింది. అందువల్ల జిల్లా రెవెన్యూ అధికార యంత్రాంగం కంప్యూటర్ ఆపరేటర్ చెంచు రెడ్డిని అదుపులోకి తీసుకుంటే మరిన్ని రికార్డుల తారుమారు వ్యవహారం వెలుగు చూసే అవకాశం ఉంది. అయినా రికార్డులు తారు మారు చేయడంలో పావులైన దళిత వీఆర్వోపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే వారిని కాకుండా వైసీపీ నేతలు, కంప్యూటర్ ఆపరేటర్, తహసీల్దార్ల పై చర్యలు తీసుకుని భవిష్యత్‌లో రికార్డులు తారుమారు చేసే అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని ఏర్పేడు ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణల తొలగింపేదీ...?

(మొదటి పేజీ తరువాయి) రోడ్లకు రెండువైపులా అన్న వ్యాపారులు తమ పరిధి దాటి రోడ్లపైకి నిర్మాణాలు చేశారు. 20 ఏళ్ల క్రితం ఆక్రమణల తొలగింపు జరిగింది. ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదు. మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాలు దాటి ఆక్రమణలు రోడ్లపైకి వచ్చాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు పెరిగిపోయాయి. ఆలయానికి వచ్చే భక్తుల వాహనాలను నిలపడానికి కూడా సరైన స్థలం అందుబాటులో లేదు. రోడ్లపైనే నిలపాల్సిన దుస్థితి. కొత్తగా వన్ టౌన్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన గోపి పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తున్నారు. ఇది హర్షించాల్సిన విషయం. ఆక్రమణలు అలాగే ఉంచి ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తే ప్రజలకు అవస్థలు తప్పవు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న వ్యాపార సంస్థలకు హద్దులు ఏర్పాటు చేయడం... పోలీసులు ప్రతిరోజు సమీక్షించడం... ట్రాఫిక్ పై ఎటువంటి అవగాహన లేని ఆలయ సెక్యూరిటీ గార్డులను తొలగించడం... మున్సి పాలిటీ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, విద్యుత్ శాఖల సమన్వయంతో ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ నిబంధనలు అమలు చేస్తే కొంతవరకు ఫలితం ఉంటుంది. ఖాళీగా తిరిగే ఆటోలను కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. ఆక్రమణలను తొలగించి ప్రజల సహకారంతో ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా కట్టడికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఇసుకను అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇసుక విధానమునకు సంబంధించి ఇసుక అక్రమ రవాణా కట్టడికి వినియోగదారులు, డి టి సి, ప్రజలు, పోలీసులు, మీడియా నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నామని ప్రతి 15 రోజులకు ఒక సారి శాస్త్రీయంగా సర్వే చేస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 58 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అమ్మకం ద్వారా జిల్లాకు రూ.91 లక్షల ఆదాయం చేకూరిందని, ఇసుక అక్రమ రవాణా కట్టడికి పూర్తి చర్యలు చేపడుతున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 74 వాహనాలను సీజ్ చేశామని, ప్రతి వాహనం నుండి 4 నుండి 5 మెట్రిక్ టన్నులు ఇసుకను తీసుకోవడం జరిగిందని దాదాపు 3,50,000 వరకు అపరాధ రుసుము రూపంలో వసూలు చేయడం జరిగిందని తెలిపారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద సి సి కెమెరాల నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ఇసుకను తరలించే వాహనదారులు నిర్ణయించిన ధరలకు అందజేయాలని తెలిపారు. గత 45 రోజుల నుండి జి ఎస్ టి, సీనరేజ్, జె సి బి లోడింగ్ చార్జెస్, ఎన్విరాన్మెంట్ టాక్స్ కలిపి ఒక మెట్రిక్ టన్నుకు రూ. 155 చెల్లించవలసి ఉంటుంది ప్రతి రోజూ 2 డిపోల నుండి ఇసుక అమ్మకం జరుగుతున్నది. ఎస్ పితో కలసి ఇసుక డిపోలలో ఇసుక అమ్మకం విధానంను పర్యవేక్షించడం జరుగుతున్నది. 10 కి మీ లోపు రూ.1200, 10-15 కి మీల పరిధిలో రూ.1400, 15-20 కి మీ ల పరిధిలో రూ.1600, 20-25 కి మీ ల పరిధిలో 1900, 25-30 కి మీ ల పరిధిలో రూ.2000 ఇలా రవాణా చార్జీలు నిర్ణయించడం జరిగింది. గరిష్ట ధర దాదాపు రూ.2,700 లకే 5 మెట్రిక్ టన్నుల ఇసుక సమకూర్చడం జరుగుతుందని, అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి రోజూ రెండు స్టాక్ పాయింట్ ల నుండి 1500 మెట్రిక్ టన్నుల ఇసుక ఉంది. మరో 80 రోజుల వరకు అమ్మకానికి సరిపడా ఇసుక స్టాక్ పాయింట్ ల వద్ద ఉందని, సచివాలయంలో నగదు చెల్లించి రసీదు తీసుకుని ఇసుక రీచ్ ల వద్ద ఇసుక కొనుగోలు చేయవచ్చునన్నారు. ఈ విలేకర్ల సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, మైన్స్ డి డి ప్రసాద్ చిత్తూరు ఆర్ డి ఓ చిన్నయ్య పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

- ఇన్‌ఛార్జి ఎంపీడీవో అబ్దుల్ రహీం

విశాలాంధ్ర- పుంగనూరు: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో సచివాలయంలో ప్రజలను రైతులను అనుసంధానం చేస్తూ గ్రామ సభలను నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని మండల ఇన్చార్జి ఎంపీడీవో అబ్దుల్ రహీం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మేరకు జాతీయ ఉపాధి హామీ గ్రామీణ కొత్త పనులను గుర్తించడం పాత పనులను కొనసాగించడమే లక్ష్యంగా ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు ఈ గ్రామ సభలకు ఎంపీపీ జడ్పిటిసి స్థానిక ప్రజలు రైతులు రాజకీయ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు అందరూ తరలివచ్చి తమ తమ సలహాలు సూచనలు గ్రామాలకు అవసరమైన పనులను గ్రామ సభ ద్వారా తెలియజేయాలని కోరుతున్నామన్నారు.

ఆదర్శప్రాయుడు మెగాస్టార్ చిరంజీవి

విశాలాంధ్ర-కోట: సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడుగా వెలుగొందుతున్న మెగాస్టార్ చిరంజీవి ఆదర్శప్రాయుడని కోట ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక బాలసదంలో గురువారం మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు జనసేన నేత అల్లం బాబు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ కుమారుడిగా జీవితాన్ని ప్రారంభించి ,స్వయంకృషితో సినీరంగంలో ఎన్నో విజయాలు,అద్భుతమైన పాత్రలు పోషించి వెండితెర ఆణిముత్యంగా పద్మ విభూషణ్ గా,మెగాస్టార్ గా ఎదిగి చిరంజీవి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని అలాగే చిరంజీవి స్థాపించిన బ్లడ్ బ్యాంక్,ఐ బ్యాంక్ ఆయనలోని మానవత్వానికి నిదర్శనమన్నారు. సేవలో ఆయన ఆదర్శవంతుడని, ఇతరులను గౌరవిం చడంలో ఆయన గుణశాలి అని పవన్ చిరంజీవిని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గూడూరు నియోజ కవర్గ టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ తిరుమల శెట్టి కోటేశ్వర రావు,చిల్లకూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు జమాల్ భాష, గూడూరు కృష్ణ,జనసేన పార్టీ కార్యకర్తలు చందు,మున్నా, తదితరులు పాల్గొన్నారు.

PASSPORT LOST

I, SEGU VENKATA LAKSHMI SAI KRANTHI VARDHAN S/o: SEGU LAKSHMI NARAYANA BABU residing at D.no: 8/58, Kummari Street, East Gudur, Gudur, Tirupati dt, AP-524101. I have last my passport bearing No: V6779508 (Issue 16-02-2022 & Expiry 15-02-2032) While I was travelling by bike from Tower Clock Center to Kummari Street, Gudur on 18-08-2024. If anyone found please inform at the above address. Cont. No: 9003195152.

ఘనంగా మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు: సినీ నటుడు కేంద్ర మాజీ సహాయ మంత్రి ప్రజారాజ్యం పార్టీ వ్యవస్థాపకులు తెలుగు నేల పులకరించే గొప్ప నటుడు మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలను భీమ గాని పల్లి సర్కిల్లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఎదుట పీపుల్స్ రాయల్ ఫ్రంట్ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ అర్బన్ సీఐ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని భారీ కేకును కట్ చేసి చిరంజీవి అభిమానులకు ఆర్పిఎఫ్ సభ్యులకు పంచి పెట్టడం జరిగింది ఈ సందర్భంగా మాధవ రెడ్డి విరుపాక్షి మాట్లాడుతూ ప్రజా నాయకుడు అభిమాన నటుడు కోట్లాదిమంది అభిమానుల ఆరాధ్య దైవం తెలుగు నాట మహుటం లేని మహా మనిషి ఉమ్మడి రాష్ట్రంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఆర్పిఎఫ్ టీం సభ్యులు జరపడం చాలా సంతోషకరమన్నారు ఆయన మరెన్నో సినిమాలో నటించి రాణించాలని రాజకీయంగా ఆర్థి కంగా అత్యున్నత స్థానంలో ఉండాలని రాబోయే రోజుల్లో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతున్ని మనసా వాచా కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో దేశాధి ప్రకాష్ చైతన్య రాయల్ హరి నాయక్ బాలాజీ నాయక్ భాస్కర్ రాయల్ ఆటో నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడిగా రామచంద్రయ్య

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు ప్రింట్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడుగా బియ్.రామచంద్రయ్య,గౌరవ అధ్యక్షులుగా శ్రీనివాస రావు,ఉపాధ్యక్షులుగా నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా సోము రెడ్డి,సలీం భాష తదితరులు సభ్యులుగా ఎన్నికయ్యారు .గురువారం ప్రెస్ క్లబ్లో అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది.ఈ నేపథ్య ంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భ ంగా ప్రింట్ మీడియా అధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రింట్ మీడియా అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

స్కిల్ హబ్లో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులకు ఉచిత శిక్షణ

విశాలాంధ్ర- సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సత్యవేడు గవర్నమెంట్ పాలిటెక్నిక్ ప్రాంగణములో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్లో స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉషాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి ఆపై విద్యార్హత కలిగిన 15 నుంచి 40 సంవత్సరాలలోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అర్హులు అని తెలిపారు ఈ కార్యక్రమము ద్వారా శిక్షణ తీసుకున్న అభ్యర్థు లకు స్కిల్ ఇండియా సర్టిఫికేషన్తో పాటు కంపెనీలలో ఉపాధి కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గములోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ కోసం 9440374535,9985344506 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు

కొత్త ఎస్ఐగా విశ్వనాథ నాయుడు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్నికలలో భాగంగా బదిలీలు పై ఇతర జిల్లాలకు వెళ్లిన ఎస్సైలు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బదిలీల ప్రక్రియ మొదలవడంతో అందులో భాగంగా మండలంలో ఎస్సైగా విశ్వనాథ నాయుడు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టారు, ఎక్కడ పని చేసిన ఈ వి వి వెంకట నరసింహ తిరుపతే వి.ఆర్.ఎస్.పి కార్యాలయానికి బదిలీ అయ్యారు, తిరుపతి విఆర్ ఎస్పీ కార్యాలయంలో ఎస్సైగా పనిచేస్తున్న విశ్వనాథ నాయుడు బదిలీపై ఎక్కడ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు పై దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే విధంగా సేవలందిస్తామన్నారు ముఖ్యంగా ఆటో కార్మికులు ప్రైవేట్ వాహనదారులతో, సమావేశం ఏర్పాటు చేసి రాక పోకల యందు నిబంధనలకు విరుద్ధంగా నడవకుండా చీరలు తీసుకుంటా మన్నారు, బజారు వీధులు ముఖ్యంగా స్కూల్ పిల్లలకు, ఆటంకం కలగకుండా, దుకాణాలకు ఎదుటిగా ద్విచక్ర వాహనాలు నెలపకుండా చర్యలు చేపడతామన్నారు,మండల ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని కోరారు.

గొల్లవారిపాలెంలో నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ పరిధిలోని గొల్లవారిపాలెం గ్రామంలో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఎన్ఎస్ ఇన్స్రుమెంట్స్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజీమే కజోకా గురువారం ప్రారంభించారు.శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ పరికరాల తయారీ సంస్థ ఎన్ఎస్ ఇన్స్రుమెంట్స్ ఇండియా,తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.35 లక్షల ఖర్చుతో దీనిని నిర్మించారు. భవనంతో పాటు మరుగుదొడ్లు,ప్రహరీ గోడ, ఫర్నిచర్,టివి,ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఇందుకు అవసరమైన భూమిని శ్రీసిటీ విరాళంగా అందచేసింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ తకావో ఇకరాషి,సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు సంజయ్ ఆనంద్,మల్లేశ్వరన్, సాయి కృష్ణ,శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, సెక్యూరిటీ ప్రతినిధి వై.రమేష్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ గ్రామ సర్పంచ్ పార్వతి సన్యాసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజీమే కజోకా మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా వైద్య సంస్థల మౌళిక సదుపాయాలను మెరుగుపరచడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ చొరవను అభినందించారు.ఈ చొరవ ఇతర పరిశ్రమలకు స్ఫూర్తిదాయకంగా మారి, వారు కూడా ఈ తరహా మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు దోహద పడుతాయన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. కాగా గతంలోను ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థ తన సీఎస్సార్ కార్యక్రమాల ద్వారా సత్యవేడులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు 26 లక్షల విలువైన అంబులెన్స్ ఏర్పాటు, రూ. 8.5 లక్షలతో తడ జెడ్‌పి హైస్కూల్‌లో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టింది.

మానికొండ తులసమ్మ కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, బుచ్చినాయుడు పల్లి గ్రామానికి చెందిన మాజీ డి.ఈ మాణికొండ రామూర్తి భార్య తులసమ్మ కర్మ క్రియలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. గురువారం ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి పులివర్తి నాని నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూటమి చంద్రగిరి మండల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ఇతరులు ఉన్నారు.

ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం అమానుషం

మహిళా డాక్టర్లకు లైసెన్సులతో కూడిన తుపాకీలు మంజూరు చేయాలి

- అంబేద్కర్ స్టార్ కృష్ణ

విశాలాంధ్ర - ఏర్పేడు: కలకత్తాలో ట్రైనీ డాక్టర్ పై జరిగిన హత్యాచారం చాలా అమాను షమని, సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని అంబేద్కర్ బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంబేద్కర్ స్టార్ కృష్ణ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘట నకు కారకులైన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సాక్షాత్తు సిబిఐ బెంగాల్ ప్రభుత్వం సాక్షాలను తారుమారు చేసిందని, శవం దహ నం అయిన తర్వాతనే ఎఫ్ఐఆర్ చేశారని సిబిఐ సుప్రీంకోర్టుకు నివేదిం చడం బెంగాల్ ప్రభు త్వం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. మహిళా డాక్టర్లకు లైసెన్సులతో కూడిన తుపాకీ లేవాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. హాస్పిటల్ వద్ద పటిష్టమైన పోలీస్ భద్రతను ఏర్పాటు చేయాలని కూడా కోరారు. మణిపూర్ లో జరిగిన ఘటనపై సత్వరమే చర్యలు తీసుకోనుంటే ఇటువంటి ఘటనలో పునరావృతం కాకుండా ఉండేవన్నారు. కల కత్తా ట్రైనీ డాక్టర్ హత్యాచార వ్యవహారంలో సిబిఐ విచారణ చేపట్టడం సంతోషమన్నారు. వెంటనే సిబిఐ ఈ విచారణ పూర్తి చేసి నిందితులకు కఠినమైన శిక్ష పడేటట్లు చేయాలని కోరారు.

వివాహ వేడుకలో పాల్గొన్న టిడిపి ఇన్‌ఛార్జి

విశాలాంధ్ర - పుంగనూరు: నందమూరి తారక రామ బడుగు బలహీన వర్గాల సంఘ అధ్యక్షుడు సీనియర్ పాత్రికేయులు చిత్తూరు జిల్లా టిడిపి కల్చరల్ అకాడమీ ప్రధాన కార్యదర్శి అప్పి రెడ్డి యాదవ్ కుమారుడు సురేష్ యాదవ్ వివాహ వేడుక పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో జరుగుతుండగా ఈ వివాహ మహోత్సవానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన దంపతులిద్దరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యలతో వందేళ్లు జీవితం గడపాలని మనసా వాచా కోరుకుంటూ ఆ దేవదేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పట్టణ పార్టీ అధ్యక్షులు నరేష్ రాయల్ రాష్ట్ర బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి లక్ష్మీపతి రాజు సమీపతి యాదవ్ వెంకట ముని యాదవ్ దేశాధి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే జిమ్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని వివేకానంద రోడ్డులో ఏర్పాటు చేసిన వెంకట్ ఫిట్నెస్ జిమ్ సెంటర్ ను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ గురువారం ప్రారంభించారు . జిమ్ సెంటర్లో ఉన్న వసతులను పరిశీలించి జిమ్ సెంటర్ నిర్వాహకులను అభినందించి అభినందనలు తెలిపారు . జిమ్ సెంటర్లో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం , ఇంపార్టెంట్ ఎక్విప్మెంట్ అందుబాటులోకి తీసుకువచ్చి శిక్షణ పొందిన మహిళ లచే ప్రత్యేకంగా మహిళలకు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు . గూడూరు పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఫిట్నెస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ శేఖర్ బాబు ఎస్సై మనోజ్ కుమార్ టిడిపి నాయకులు భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర రాజు , ఉమ్మడి వెంకటేశ్వర్లు , మధు యాదవ్ , జిమ్ సెంటర్ నిర్వాహకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

- ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేనపార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బాధ్యత వహిస్తున్న పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే గ్రామసభల్లో జనసేన నాయకులు, జనసైనికులు పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయాలని జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశే ఖర్ రావు కోరారు. గూడూరు జనసేనపార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో ఉపాధి హామీ పనులు ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 13326 పంచాయతీల్లో ఒకే రోజు జరిగే ఈ గ్రామసభల్లో ఉపాధిహామీ పథకం ద్వారా 4500 కోట్లతో 87 రకాల పనులకు ఆమోదం జరుగుతుం దన్నారు. దేశంలోనే మొదటి సారిగా భారీ స్థాయిలో ఒకేరోజు జరిగే ఈ గ్రామసభలో ఏ గ్రామపంచాయతీలో ఓటు వుంటే ఆ గ్రామపంచాయతీలో జరిగే సభలో జనసేన నాయకులు టీడీపీ,బీజేపీ శ్రేణులతో కలిసి సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు అక్బర్ కుమార్, క్రాంతి, గోపాల్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో గురువారం ఎస్సై వేటూరి బ్రహ్మానాయుడు ట్రాఫిక్ రూల్ అతిక్రమించిన 40 మందిపై పెట్టి కేసుల నమోదు చేశారు. వ్యాపారస్తులు తమ దుకాణాలు హద్దులు దాటి రోడ్డును ఆక్రమిస్తూ వస్తువులు రోడ్డు పై పెట్టి ట్రాఫిక్ కి అంతరాయం కలిగిస్తున్నారని, ఎవ్వరు వస్తువులు బయట పెట్టకుండా మీ దుకాణాలు హద్దుల్లోనే వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. అలాగే ఆటోలు, భారీ వాహనాలు నిర్ణయించిన టైంలోనే బజార్లోకి రావాలని, రోడ్డుపై వాహనాలు అడ్డంగా నిలిపి ట్రాఫిక్ రూల్స్ కి అంతరాయం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సులూరుపేట ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ ను పాటిసు అందరూ సహకరించాలని సూళ్లూరుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ వేటూరి బ్రహ్మానాయుడు కోరారు.

ముచ్చివోలు దళితుల భూమి కబ్జా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలులో కొంతమంది అగ్రవర్గాల వారు దళితుల భూమి కబ్జా చేశారని సీపీఐ మండల కార్యదర్శి మించల శివకుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. ముచ్చివోలులో సుమారు 150 దళిత కుటుంబాలు నివాసం ఉంటున్నాయన్నారు. ఇక్కడ దళితులకు చెందిన పంట కాలువను అగ్రవర్ణాల వారు ఆక్రమించుకుని సాగు చేస్తున్నారన్నారు. ఈ భూమికి విముక్తి కలిగించాలని అధికారులకు విన్నవించినా వారు పట్టించుకోలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు గడచినా దళిత, గిరిజన గ్రామాలు అభివృద్ధికి నోచుకోక పోవడం బాధాకరమన్నారు. నిరుపేదలు ఉండానికి ఇల్లు.. త్రాగడానికి నీరు లేదన్నారు. దళిత, గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆయన మండిపడ్డారు. భూ బకాసురులు పట్ట పగలే యంత్రాలతో ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్న ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. దళితుల భూమికి రక్షణ కల్పించక పోతే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఇకనైనా కలెక్టరు స్పందించి ముచ్చివోలు దళితులకు న్యాయం చేయాలని శివకుమార్ డిమాండు చేశారు.

ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పద్మవిభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు గురువారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెళ్లిమండపం వద్ద జనసేన పట్టణ అధ్యక్షుడు తోట గణేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తొట్టంబేడు మండల అధ్యక్షుడు పేట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వినుత కోటా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈమెతో పాటు పలువురు నేతలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు భరోసా కల్పించడమే లక్ష్యం

- బడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వ పథకాలు అందాలి
- ప్రతి నెలా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం
- కలెక్టర్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పని చేస్తుందని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి, ఎమ్మెల్యేలు కోనేటి ఆదిమూలం, కోరుగొండ్ల రామకృష్ణ, నెలవల విజయశ్రీ, ఎస్సీ సుబ్బరాయుడు, కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కొరకు, వారికి భరోసా కల్పించేలా ప్రభుత్వ పథకాలు బడుగు బలహీన వర్గాల అర్హులకు అందేలా, ఆర్థిక సామాజిక భద్రత, న్యాయం అందేందుకు ఈ సమావేశాలకు వేదిక ఈ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అని తెలిపారు. జిల్లాలో సివిల్ రైట్స్ డే ప్రతి నెల చివరి రోజున తప్పనిసరిగా మండలాల్లో జరపాలని సూచించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ పథకాలు, న్యాయపరమైన అంశాలు ప్రాధాన్యతగా అందేలా చూడాలని సీఎం ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. శ్మశాన వాటికలు లేని గ్రామాలలో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సదరు సమావేశానికి ప్రతి అధికారి హాజరు కావడం ఎంతో సంతోషంగా ఉందని, మండలాల్లో అంబేద్కర్ భవనాలు మంజూరు అయిన వాటి వివరాలు సభ్యులకు అందించాలని కోరారు. డివిజన్లలో, మండలాల్లో జరిపే విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహణకు సంబంధించి జిల్లా కమిటీ సభ్యులకు సమాచారం అందించాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న హాస్టల్ భవనాలను కూల్చి వేసి వాటి స్థానంలో కొత్త భవనాల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే ఆది మూలం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులపై పోలీసులు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని మాత్రమే కేసు నమోదు చేయాలని, రాజకీయ కక్షలు, వ్యక్తిగత కక్షలతో ఇవి జరగరాదని కోరారు. సభ్యులు సూచిస్తూ బ్యాంకులలో ఎస్సీ, ఎస్టీ లకు వ్యక్తిగత రుణాలు మంజూరు, ఎంఎస్ఎంఈ తదితర రుణాలను అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశ ప్రారంభానికి ముందు గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై తీసుకున్న చర్యల నివేదికపై చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, కన్వీనర్ జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, డీఏంసీ సభ్యులు రాపూరి ప్రసాద్ బాబు, ఎన్సీ రమణయ్య, కేవీ రమణ ప్రగతి ఎన్జీఓ, వెంకటాచలం, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

టీబీ, ఎస్‌టిఐ, హెచ్ఐవిపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం: హెచ్ఐవి అంటు వ్యాధి కాదు అని అంటించుకునే వ్యాధి, ఎలాంటి ఆకర్షణలకు గురికాకుండా, టాటూలు వేయించుకోకుండా జాగ్రత్తగా ఉండాలని కోర్ సంస్థ ప్రతినిధి తులసి విద్యార్థులకు సూచించారు. గురువారం మండలంలోని నెరబైలు జూనియర్ కళాశాలలో "మీకు తెలుసా" ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు హెచ్ఐవి పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కోర సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుమలత మాట్లాడుతూ హెచ్ఐవి అంటిన వారికి ప్రభుత్వ హాస్పిటల్లో ఉచితంగా వైద్య సేవలు అందుతాయని, హెచ్ఐవి ఒకసారి వస్తే దానికి పూర్తి నివారణ లేదు, హెచ్ఐవి ఉందా లేదా అని తెలియడా నికి హెచ్ఐవి టిజిటి టెస్ట్ చేయించు కుంటే పాజిటివ్ లేదా నెగటివ్ అని తెలుస్తుందని ఆమె తెలిపారు. "మీకు తెలుసా" ప్రోగ్రాంలో భాగంగానే యర్రావారిపాళ్యం విలేజ్ లో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిం చడం జరిగింది. టీబీ, ఎస్‌టిఐ, హెచ్ఐవి వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, ఈ వ్యాధులు ఉన్నట్లయితే తక్షణమే డాక్టర్స్‌ని సంప్రదించాలని ప్రాజెక్టు మేనేజర్ సుమలత ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, మెడికల్ ఆఫీసర్లు, కోర్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-చిత్తూరు: ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలోని పలు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో సభ్యత్వం నమోదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పైన విద్యార్థులు పోరాటాలకు శ్రీకారం చుట్టాలని, రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అవకతవకలను గుర్తు పెట్టుకుని కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి విద్యార్థుల పక్షాన నిలబడి వారి ఎదుగుదలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు పై చదువులకు చదవడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్నటువంటి అమ్మఒడి విద్యా దీవెన వసతి దీవెన బకాయిలను వెంటనే రిలీజ్ చేసి అలాగే ఈ సంవత్సరం నుండి రావాల్సినటువంటి స్కాలర్షిప్ అన్నిటిని కాలేజీ యాజమాన్యాలు అకౌంట్లోకి పంపించి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన కోరారు. ఈనెల 27 28 29వ తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్స్ లో నెలకొన్నటువంటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద రిలే నిరాహార దీక్షలను విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మున్నా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

24న ఎస్వీయూలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ముందడుగు వేస్తోంది. ఇటీవల తొలిదశ నియామక డ్రైవ్‌ను చేపట్టిన ఎస్వీయూ 22మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పించింది. ఈ నేపథ్యంలోనే మరో మారు నియామకాల డ్రైవ్‌కు ఎస్వీయూ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 24వ తేదీ సత్వా ఇన్ఫోటెక్ సదరలాండ్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ భాగస్వామ్యంతో ఎస్వీ యూనివర్సిటీ రెండవ దశ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులతో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు చర్చించారు. ఆగస్ట్ 24న ఉదయం 9 గంటలకు ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్‌లోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌లో ఈ డ్రైవ్ జరగనుంది. 2022, 2023, 2024 సంవత్సరాల్లో ఉత్తీర్ణులైన, ఏదైనా అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ కలిగిన వారు అర్హులని రిజిస్ట్రార్ తెలిపారు.

రైతులకు భూసార పరీక్షలపై శిక్షణ



విశాలాంధ్ర-సోమల: సోమల మండలం 81.చిన్న ఉప్పరపల్లి గ్రామం నందు గురువారం జిల్లా వ్యవసాయ కేంద్రం సహాయ సంచాలకులు నాగ పద్మిని మరియు ఏరువాక శాస్త్రవేత్త సంధ్యారాణి పాల్గొని రైతులకు తాము ఎలాంటి పంటలు వేసుకోవాలి, ఏవిధంగా వేస్తే అధిక దిగుబడులు వస్తాయి, అంటు రోగాల నుండి పంటలను ఎలా కాపాడు కోవచ్చు అనే అంశాలపై వివరించారు. అలాగే రైతులు తమ యొక్క భూములు ను భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలును బట్టి ఎరువులను ఎలా వాడాలని తెగుళ్లు సోకకుండా ఎలాంటి క్రిమిసంహారక మందులు వాడాలో తెలియ జేశారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామంలోని టొమోటో, వరి మరియు వాణిజ్య పంటలు ను సందర్శించి రైతులకు సూచనలు చేశారు. అలాగే ఆగస్టు నెలలో ఈ. పంటను నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఓ సుధాకర్ తెలిపారు. అలాగే సూక్ష్మ బిందు సేద్యం కు చేసే రైతులకు ప్రభుత్వం 5ఎకరాలు లోపు ఉన్న వారికి 90 శాతం డ్రిప్ పరికరాలను అందజేస్తున్న విషయం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ సంఘం సిబ్బంది కుమార్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా జీవితంలో మమేకమైన శ్రమజీవుల కళే జానపదం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జానపద దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బిడ్డకు పాలిస్తూ తల్లి పాడిన జోలపాటే లాలిపదమై అది జనపదంగా మారిందని ఈ సందర్భంగా గుండాల గోపీనాథ్ రెడ్డి గుర్తు చేశారు. అందులో నుంచి శాస్త్రీయ లలిత సంగీతం పాటలు పుట్టుకొచ్చాయన్నారు. శ్రామికుడు కర్షకుడు తన కష్టాన్ని మర్చిపోవడానికి వారు చేస్తున్న పని హుషారుగా సాగటానికి ఆటపాట చిందులతో జానపదం ఉద్భవించిందని గోపీనాథ్ రెడ్డి అన్నారు. చెమటోడ్చి శ్రమించే శ్రామికుల చెమట బిందువుల నుంచి ఉద్భవించేదే జానపదమని మహాకవి శ్రీశ్రీ చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా జానపద కళాకారులు సాంబోలు హరినాథ్ కన్నప్పగారి కేశవరెడ్డి చంద్రబాబు నాయుడును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫణిభూషన్ రెడ్డి, సుబ్రమణ్యం యాదవ్, సుబ్రహ్మణ్య రెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, మురళీ జయంత్, కళాకారులు పాల్గొన్నారు.

చిరంజీవి సేవా సంఘం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి జన్మదినం సందర్భంగా సూళ్లూరు పేట చిరంజీవి సేవా సంఘం ఆధ్వర్యంలో గొల్లలములువు గ్రామంలో పోలయ్య కుటుంబానికి రూ.14 వేలు, ఒక బియ్యం బస్తా అందించడం జరిగినది. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షులు మాభాష మాట్లాడుతూ మా అన్నయ్య చిరంజీవికి 69వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం పోలయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఈనెల 16వ తేదీన షార్ట్ సర్క్యూట్‌తో సిలిండర్ పేలడంతో ఇల్లు మొత్తం దగ్ధమై దిక్కు తోచని పరిస్థితుల్లో ఉన్న పోలయ్య కుటుంబానికి చిరంజీవి సేవా సంఘం సభ్యులు చిరంజీవి జన్మదిన సందర్భంగా సహాయం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవా సంఘం సభ్యులు ఎస్.కే మాభాష, హరిబాబు, కోటయ్య, కళ్యాణ్ జనసేన నాయకులు రమణ,దాస్, జగదీష్, జనసేన వీర మహిళ పద్మజ మెగా అభిమానులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్ట్

విశాలాంధ్ర - పాకాల : బెల్ట్ షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 27 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేష్ బాబు తెలిపారు. ఆయన తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పాకాల మండలంలోని దామలచెరువులో పురుషోత్తం గుప్త అక్రమంగా మద్యం అమ్ముతున్నాడన్న విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం ఉదయం పోలీసులు అతని ఇంటిపై దాడి చేసి అక్కడ ఉన్న 27 మద్యం బాటిల్లు స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై ఎస్సై మహేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జూనియర్ కళాశాలలో జానపద దినోత్సవం

విశాలాంధ్ర-పాకాల: స్థానిక పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ప్రిన్సిపాల్ బేబీశ్వర్ రెడ్డి అధ్యక్షతన జానపద దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర జానపద కళారూపాల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు తాళ్ల రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జానపద దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు జానపదాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.పల్లెలలోని వాడుక పదాలే జానపదాలుగా మారాయని తెలిపారు. జానపద గీతాలు సులభతరంగా అర్థమవుతాయని అలాగే మనసుకు హత్తుకునేలా ఉంటాయన్నారు. కొన్ని జానపద గీతాలు పాడి వినిపించారు. విద్యార్థులు జానపదాల పట్ల ఆసక్తి చూపించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు జానపద గీతాలకు వేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.. ఈ కార్యక్రమంలో జానపద సేవా సమితి జిల్లా అధ్యక్షులు హేమంత్, వేణుగోపాల్ అధ్యాపకులు తులసిరామ్ రెడ్డి ఎన్విఎన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు తక్షణం స్పందించాలి

ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విశాలాంధ్ర-చిత్తూరు: డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో అందే ప్రజా సమస్యలపై తక్షణం స్పందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫోన్ ద్వారా సమస్యలు స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు మేయర్ ఎస్ అముద, కమిషనర్ అరుణ పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన సమస్యలను విని నమోదు చేసుకున్నారు. పలు సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానంగా ట్రాన్స్ కో, రెవిన్యూ, పోలీస్ విభాగాలకు సంబంధించి ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరిష్కరించాలన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి నీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చిత్తూరును మార్చాలి. అందంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 8న జరిగిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో అందిన 34 ఫిర్యాదుల్లో 19 పరిష్కరించగా.. 15 పురోగతిలో ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి 21 ఫిర్యాదులందగా 15 పరిష్కరించామని, 6 పనులకు సంబంధించి అంచనాలు రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ రామకృష్ణుడు, నగరపాలక సంస్థ, చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు పాల్గొన్నారు.

నేటి గ్రామ సభలకు అందరూ హాజరు కావాలి

ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం పంచాయతీల వారీగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన గ్రామ సభలకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయితీలలో నిర్వహించు గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు కూటమి పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు. ఆయా పంచాయితీల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టదలచిన అభివృద్ధి పనులను ఎంపిక చేసి గ్రామ సభలో పంచాయతీ తీర్మానం చేయబడుతుందన్నారు. తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పనకు అవసరమైన పనులను ఈ గ్రామ సభలో ప్రతిపాదించి తీర్మానం చేయవచ్చని ఎమ్మెల్యే వివరించారు. ఇలా తీర్మానం చేసిన పనుల జాబితాను జిల్లా కలెక్టరుకు పంపి పరిపాలన అనుమతి పొందిన అనంతరం కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించి పూర్తి చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలకు ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి పనులు ఎంపిక చేసి గ్రామాల్లో ఉవ్వెత్తున అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని కీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కోరారు.

కమిషనరు రమేష్ బాబు బదిలీ

కొత్త కమిషనరుగా చరణ్ తేజ్ రెడ్డి..?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు ముప్పాళ్ల రమేష్ బాబు గుంటూరు జిల్లా పొన్నూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తిరుపతి నగర పాలక సంస్థలో పని చేస్తున్న చరణ్ తేజ్ రెడ్డిని కమిషనరుగా నియమించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈయన నియామకంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా ముప్పాళ్ల రమేష్ సార్వత్రిక ఎన్నికలకు మునుపు ఇక్కడకు బదిలీపై వచ్చారు. పురపాలక సంఘం పరిధిలో ఎన్నికలు సజావుగా జరగడానికి ఎంతో కృషి చేశారు. ఎన్నికలు ముగియడంతో పలువురు పురపాలక సంఘం కమిషనర్లను రాష్ట్ర ప్రభుత్వం గురువారం బదిలీ చేసింది. ఇందులో భాగంగా ముప్పాళ్ల రమేష్ బాబును పొన్నూరు పురపాలక సంఘం కమిషనరుగా బదిలీ చేసింది.

కొత్త సిఐగా తిమ్మయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తిరుపతి జిల్లా నుండి ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లిన అధికారులు తిరిగి జిల్లాకు బదిలీపై వచ్చిన వారిలో బి ఎన్ కండ్రిగ మండల సిఐగా ఎం తిమ్మయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కడప తాలూకా యూజీపీఎస్ లో పనిచేశారు. బదిలీలో భాగంగా ఆయన ఎక్కడ బాధ్యతలు చేపట్టారు. ఎక్కడ సిఐగా పని చేసిన విక్రం ఎన్నికల బదిలీలు వెళ్లిపోయారు అప్పటినుండి ఖాళీగా ఉన్న స్థానంలో తిమ్మయ్య బాధితులు అందుకున్నారు.

నేడు ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ

హాజరు కానున్న ఎంఎల్ఏ నాని

విశాలాంధ్ర-చంద్రగిరి: శుక్రవారం నియోజకవర్గంలో జరిగే ఉపాధి హామీ పథకం గ్రామ సభలకు ఎంఎల్ఏ పులివర్తి నాని హాజరు కానున్నారు. తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ళపల్లి లో జరిగే గ్రామ సభ అనంతరం నాని చంద్రగిరిలో జరిగే గ్రామ సభకు హాజరు కానున్నారని ఎంఎల్ఏ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేశారు. చంద్రగిరి మండలం, మధ్యాహ్నం 12 గం" లకు చంద్రగిరి పంచాయితీ, పాత ఎంపీడీవో కార్యాలయం(ఖాళీ స్థలంలో ఏర్పాటు) ఈ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ సభలో ఉపాధి హామీ సిబ్బందితో సహా గ్రామ ప్రజలు ఉపాధి హామీ కూలీలు హాజరై తమ అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు.

ఉచిత మెగా పశు వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉచిత మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని రాస్ నిర్వాహకులు తెలిపారు. రేణిగుంట మండలం, ఆర్. అగ్రహారం గ్రామములో రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ద్వారా ఆర్. అగ్రహారం, పరిసర గ్రామాలలోని రైతులకు సంబంధించిన అన్ని పశువులకు, జీవాలకు, రేణిగుంట ఏరియా వెటర్నరీ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. సునీత వారి బృంద సహకారంతో ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి తీసుకొచ్చిన అన్ని పశువులకు, దూడలకు, జీవాలకు సంబంధించి, ఈ కాలంలో ఎటువంటి సమస్యలు వస్తున్నాయి, వాటి నివారణోపాయాలు, వీటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసి, అవగాహన కల్పించి, వాటి ఆరోగ్యపరంగా అన్ని తనిఖీలు చేసి, తగిన సూదులు, మందులు ఉచితముగా అందజేశారు. వచ్చిన ప్రతి పశువుకి, జీవానికి పురుగుల మందు తాగించారు. పిడుదులకు సంబంధించి మందును స్ప్రే చేయించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వెటర్నరీ డాక్టర్ ప్రవంతి, ట్రస్టీ సుబ్బరత్నమ్మ, ట్రస్ట్ సిబ్బంది గిరిప్రసాద్, ఇందుమతి, అన్నలగన్, స్వాతి, శంకరయ్య, గోపాల మిత్రలు ముని, లోకేష్, క్లస్టర్ లీడర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా టీడీపీ కార్యాలయం ఏర్పాటు

విశాలాంధ్ర-పలమనేరు : పలమనేరు మండలం కొలమాసనపల్లి పంచాయితీ కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ నాయకులు ఘనంగా ప్రారంభించారు. పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు కొలమాసన పల్లి సీనియర్ నాయకులు వెంకటరత్నం, సెల్వ రాజు, గణేష్‌లు తెలిపారు. కార్యాలయ స్థాపన ముఖ్య ఉద్దేశం పంచాయితీలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, నియోజక వర్గంలో కొలమాసనపల్లి పంచాయితీకి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాయుడు, సెల్వ రాజు, ఆనంద, మణి, షరీఫ్, భాస్కర్, వినోద్, సునీల్, దేవేంద్ర, వెంకటేశు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐ, ఎస్ఐ లను కలిసిన జనసేనా రూరల్ మండల నాయకులు

విశాలాంధ్ర-పలమనేరు: రూరల్ మండల జనసేన పార్టీ నాయకులు గురువారం నూతనంగా పదవి నియమితులైన పలమనేరు అర్బన్ సిఐ నరసింహరాజు, ఎస్ ఐ స్వర్ణ తేజ లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు మోతుకూరు, ఉపాధ్యక్షులు భువనేశ్వరి మాధవ, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు మరియు పంచాయితీ ఇంచార్జులు పాల్గొన్నారు.

బంగారమ్మ ఆలయంలో ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేక వేడుక

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరంలోని బంగారమ్మ ఆలయంలో గురువారం ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకం వేడుకలు తెల్లవారుజామున 4 గంటలకు మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ట, పంచాంగవ్య ప్రాశన ,అకల్మష హోమం, వాస్తు పూజ,వాస్తు హోమం, వాస్తుపర్యాగ్నికరణం, గోపూజ లక్ష్మీనారాయణ పూజ వేద పండితుల నిర్వహించారు. ఈ ద్వితీయ పుష్కర కుంభాభిషేకం మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. సాయంత్రం గణపతి పూజ, రక్షబంధన పూజ, కంకణ ధారణ, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట, ఉక్త హోమము, లఘు పూర్ణాహుతి, వాంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్ హరిత దంపతులు, కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్లై దంపతులు, శిరీష భక్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక పాలనకు కృషి

గాలి భాను ప్రకాష్, నగరి నియోజకవర్గ శాసనసభ్యులు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు సబ్-రిజిస్ట్రార్ ఉదయం కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ నగరి నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శక పాలనకు కృషి చేస్తానని నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.నగరి నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలలో ఎమ్మెల్యే పేరుతో ఎవరు వసూళ్లకు పాల్పడినా సహించేది లేదని.. నియోజకవర్గ ప్రజలంతా దీనిని గ్రహించాలని పేర్కొన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నవి ప్రజలకు సేవ చేయడం కోసమేనని.. వారిని పదే పదే తిప్పించుకోవడం తగదని పేర్కొన్నారు.పుత్తూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రికార్డు రూమ్ పాడుబడటంతో కలెక్టర్ ద్వారా నూతన భవనాన్ని మంజూరు చేయిస్తానని అధికారులు ప్రతిపాదనలు పంపాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు సబ్-రిజిస్ట్రార్ యోగానంద్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు పెండ్లి వేడుకలలో వెలగపల్లి

విశాలాంధ్ర-చిల్లకూరు: చిల్లకూరు సమీపంలో ని దివ్య కళ్యాణ మండపంలో గురువారం జరిగిన వివాహ వేడుకకు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, మాజీ తిరుపతి యంపి, మాజీ తాజా యంయల్ఏ వెలగపల్లి వరప్రసాద్ రావు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. గూడూరు నియోజకవర్గంలో వెలగపల్లికి పలువురు అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు మరియు ఆత్మ బంధువులు ఉండటంతో ఆయన రాకతో ఉత్సాహపూరిత వాతావరణం నెలకొంది. ఆయన యంయల్ఏ గా తన పదవీకాలంలో ఉన్నతీరును, ఇప్పటి తీరును చూస్తున్న పరిశీలకులు, అప్పుడు ఆయన పై ఉన్న తమ అభిప్రాయాలను మార్చుకొని ఇప్పుడు ఏమీ చెప్పకుండా గుంభనగా ఉండటం మాత్రం గమనార్హం. ఎంతైనా ఆయన తాను ఐఎఎస్ అని ప్రతి దగ్గరా, ప్రతి విషయంలో చెప్తూ ఉన్నప్పుడు లేచిన స్వరాలు నేడు అది నిజమే కదా అని తమకు తామే గుర్తు చేసుకొంటున్నారు. 5 సంవత్సరాలు 60 నెలలు ఎవరికైనా పరిపిలనా వ్యవధి మరి జరిగింది ముచ్చటగా మూడో నెలలో ఉన్న విషయం బాగానే అవగతం అవుతూనే ఉంది.

రోగులకు చీరలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-కోట: కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణులకు శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి సహకారంతో దాతలు నెల్లూరుకు చెందిన చంద్రయ్యదాతృత్వంతో పండ్లు, చెన్నైకి చెందిన నాగలాపురం గిరిధర్ రెడ్డి మహేశ్వరమ్మల పెళ్లిరోజు సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయి అక్షయ సేవా సమితి చైర్మన్ అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, మారం బాలాజీ, ఎం.రమణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక అక్రమ మద్యం స్వాధీనం.. ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-గుడిపాల: కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని గురువారం గుడిపాల పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాల మేరకు చిత్తూరు వేలూరు జాతీయ రహదారి నరహరి పేట చెక్‌పోస్ట్ వద్ద గురువారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా తమిళనాడు నుండి వచ్చిన ఒక ఇండికా కారు పోలీసుల వాహన తనిఖీలను గమనించి వేగంగా పారిపోవడానికి ప్రయత్నించగా ఎస్ఐ రామ్మోహన్ పోలీసు సిబ్బందితో కలిసి కారును డ్రైవర్ను పట్టుకొని కారులో తనిఖీ చేయగా అందులో కర్ణాటకకు చెందిన 13 బాక్సుల కర్ణాటక టెట్రా ప్యాకెట్ ఉండటంతో కర్ణాటక మద్యంతో పాటు ఒక ఇండికా కారును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా డ్రైవర్ మండలంలోని మరకల కుప్పం హరిజనవాడకు చెందిన రాబర్ట్(34)ను అదుపులోకి తీసుకొని విచారించగా అతడు మండలంలోని వెప్పాలా మాను చేనుకు చెందిన ఉదయ్ కుమార్ తో కలిసి కర్ణాటక మద్య వ్యాపారం చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఈ సందర్భంగా ముద్దాయి రాబర్ట్ ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఉదయ్ కుమార్ పరారీలో ఉండటంతో త్వరలోనే ఉదయ్ కుమార్‌ని పట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఎబినేష్ కార్తీక్ రామకృష్ణ లక్ష్మీపతి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నాయుడు పేట: నాయుడుపేట మండల అభివృద్ధి అధికారి సమావేశ మందిరంలో, గురువారం రూరల్, అర్బన్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లకు, సి.ఆర్.పి.లకు ఓపెన్ స్కూల్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి జి.భువనేశ్వర్ శర్మ, మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం అధికారులకు అవగాహన కల్పించారు. 10వ తరగతి ఫెయిల్ అయినవారు, 10వ తరగతిలో స్కూల్ మానేసిన వారు గానీ ఈ ఓపెన్ స్కూల్స్‌ని ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. అర్హులందరూ ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు తెలియజేశారు.

రేపు ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్-14 క్రికెట్ బాలుర జట్టు ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి కేసీసీ క్రికెట్ నెట్స్ నందు ఈ నెల 24వ తేదీ శనివారం మధ్యాహ్నం 2 గంటలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి..విజయ్ కుమార్ ఆదేశాల ప్రకారం జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -14 బాలుర క్రికెట్ జట్టు ఎంపిక జరుగుతాయని ఇంచార్జి దుర్గా ప్రసాద్ (కన్న), గోపాల్ తెలిపారు. ఈ ఎంపిక శ్రీకాళహస్తి రూరల్, అర్బన్, తొట్టంబేడు, కేవీబీపురం, ఏర్పేడు మండల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. హాజరయ్యే వారు తమ వెంట ఆధారకార్డు, పుట్టిన తేదీ సర్టిఫికెట్, కిట్టు, తెల్లని దుస్తులు తో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8341540009, 9949665350 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

మదర్ తెరిసా ఫౌండేషన్‌లో అంగవైకల్య పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో సిటిఆర్ నత్తం గ్రామం నందు డి.లలితా తల్లిదండ్రులు కోమలత సుధాకర్ వీర్ ఆధ్వర్యంలో రెండో కుమార్తె జన్మదిన సందర్భంగా పుత్తూరు ఎన్జీవో కాలనీలో మదర్ తెరిసా ఫౌండేషన్ కలిగిన 30 మంది అంగవైకల్యం కలిగిన పేద విద్యార్థులకు తన జన్మదిన సందర్భంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నిరుపేద అయిన వారికి కడుపునిండా ఒక పూట అన్నదాన కార్యక్రమం చేయాలని నిర్ణయించుకున్నారు. పలుచోట్ల నిరుపేదలు అయిన వృద్ధులకు వికలాంగులకు అన్నదానం చేస్తారు. అనంతరం నీరు పేదలైన విద్యార్థులకు డి.లలితా జన్మదినం వారి మధ్యలో ఇలాంటి జన్మదినం జరుపుకోవాలని ఆమె కోరిక మేరకు తల్లిదండ్రులు కలిసి అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్క బిడ్డకి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వయంగా వారు చేతుల మీదగాని బిడ్డలకి స్వీట్లు ఫ్రూట్స్ సబ్బు పేస్టు సామగ్రితో వస్తువులు బిడ్డలకి అందించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా ఫౌండేషన్ చైర్మన్ శివయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గురుదక్షిణామూర్తి ఆలయ మహా కుంభాభిషేకం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు నగరం గిరింపేట సిబి రోడ్డులోని శ్రీ గురుదక్షిణామూర్తి ఆలయ మహా కుంభాభిషేకాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా గురు కృప ట్రస్ట్ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్త గురుగణేష్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి తొలుత ఆలయ ప్రాంగణంలో ఉన్న 200 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వినాయక స్వామి ఆలయ జీర్ణోద్దరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తులతో నిర్వహించారు. అనంతరం 72 గంటల పాటు శాంతి హెూమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకృప ట్రస్ట్ నిర్వాహకులు గురుగణేష్ మాట్లాడుతూ .జిల్లాలో ఒక చిత్తూరు నగరంలోనే శ్రీ గురుదక్షిణామూర్తికి ప్రత్యేక ఆలయం ఉందన్నారు. 2005 వ సంవత్సరంలో ఈ ఆలయాన్ని నిర్మించి ప్రారంభించినట్లు వెల్లడించారు. దక్షిణం దిక్కులో ముఖం ఉండేలా ఉన్న స్వామివారిని దర్శించుకుంటే అన్ని పాపాలు పరిహారం కావడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని ఆయన వెల్లడించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. నగరంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు. వీరికి ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో శ్రీ కాలభైరవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వెంకటేష్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

గ్రామ సభలను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గూడూరు : నేడు జరిగే గ్రామ సభల్లో అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గూడూరు మండల ప్రజ పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు గ్రామాల ద్వారా అవసరమైన పనులను గుర్తించి, పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి అన్నారు. గ్రామ సభల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన పెట్రోల్ బంకు ప్రారంభం

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోలు బంకు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో ఉన్న ఒక్కగానొక్క పెట్రోల్ బంక్ వ్యాపారం అత్యధిక లాభాలు చేకూర్చాలని యజమానిని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో గుడిపాల మండల ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులు మండల తెలుగుదేశం అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షులు అనిల్ చౌదరి, బాలాజీ నాయుడు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: కోర్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం మండలంలోని ముక్కలతూరు ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8, 9 ,10 తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం మీకు తెలుసా అనే ఐఇసి క్యాంపు ద్వారా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం, ఓ ఆర్ దబ్ల్యు రేవతి, పి దుర్గా, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ సభలకు అందరూ హాజరు కావాలి

- అభివృద్ధి పనుల ఎంపికలో కీలకంగా వ్యవహరించండి
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలో శుక్రవారం అన్నీ పంచాయితీలలో నిర్వహించు గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతి నిధులతో పాటు కూటమి పార్టీలకు చెందిన అన్నీ కేడర్ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. ఆయా పంచాయితీ లలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టదలచిన అభివృద్ధి పనులను ఎంపిక చేసి గ్రామ సభలో పంచాయితీ తీర్మానం చేయబడుతుందన్నారు. తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పనకు అవసరమైన పనులను ఈ గ్రామ సభలో ప్రతిపాదించి తీర్మానం చేయవచ్చని ఎమ్మెల్యే వివరించారు.ఇలా తీర్మానం చేసిన పనుల జాబితాను జిల్లా కలెక్టర్కు పంపి పరిపాలన అనుమతి పొందిన అనంతరం కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించి పూర్తి చేస్తారన్నారు. రాష్ట్రంలోని అన్నీ గ్రామ పంచాయితీలకు రేపు 23న శుక్రవారం ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి పనులు ఎంపిక చేసి గ్రామాల్లో ఉవ్వెత్తున అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సభల్లో అధికారులు, ప్రజాప్రతి నిధులతో పాటు పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని కీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

27న తిరుచానూరు శ్రీకృష్ణస్వామి ఆలయంలో గోకులాష్టమి

పెద్దశేష వాహనంపై శ్రీకృష్ణస్వామి కటాక్షం

విశాలాంధ్ర-తిరుచానూరు: శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీకృష్ణస్వామి ఆలయంలో ఆగస్టు 27వ తేదీన గోకులాష్టమి పర్వదినాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. గోకులాష్టమి రోజున ఉదయం శ్రీకృష్ణస్వామి మూలవర్లకు అభిషేకం, అర్చన నిర్వహిస్తారు. శ్రీ కృష్ణస్వామి ముఖ మండపంలో మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు శ్రీ కృష్ణ స్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సాయంత్రం స్వామివారికి ఊంజల్‌సేవ జరుగనుంది. రాత్రి 7 నుండి 8.15 గంటల వరకు స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. అనంతరం రాత్రి 8.30 నుండి 9 గంటల వరకు గోపూజ, గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు.అదేవిధంగా ఆగష్టు 28న ఉట్లోత్సవంను పురస్కరించుకొని సాయంత్రం 5 గంటలకు శ్రీ కృష్ణస్వామివారికి ఊంజల్‌సేవ జరుగనుంది. సాయంత్రం 6.15 నుండి రాత్రి 7.30 గంటల వరకు స్వామివారికి ఉట్లోత్సవం, ఆస్థానం నిర్వహిస్తారు. ఈ కారణంగా ఆగష్టు 27న ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవను టీటీడీ రద్దు చేసింది.

గ్రామ సభలకు అందరూ హాజరు కావాలి

ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపు

విశాలాంధ్ర-వెంకటగిరి: శుక్రవారం నాడు వారి వారి పంచాయితీలలో నిర్వహించు గ్రామ సభలకు అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు కూటమి పార్టీలకు చెందిన అన్నీ కేడర్ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆయా పంచాయితీలలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టదలచిన అభివృద్ధి పనులను ఎంపికచేసి గ్రామసభలోపంచాయితీ తీర్మానంచేయబడుతుందన్నారు. తమ గ్రామ అభివృద్ధికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులతో పాటు ఇతర మౌలిక వసతులు కల్పనకు అవసరమైన పనులను ఈ గ్రామ సభలో ప్రతిపాదించి తీర్మానం చేయవచ్చని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఇలా తీర్మానం చేసిన పనుల జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపి పరిపాలన అనుమతి పొందిన అనంతరం కేటాయించిన నిధులతో పనులు ప్రారంభించి పూర్తి చేస్తారన్నారు.రాష్ట్రంలోని అన్నీ గ్రామ పంచాయితీలకు ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి పనులు ఎంపిక చేసి గ్రామాల్లో ఉవ్వెత్తున అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేపటి గ్రామ సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు పార్టీ శ్రేణులు విస్తృతంగా పాల్గొని కీలకంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

గ్రామీణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలోని 700 పంచాయతీలలో శుక్రవారం జరిగే గ్రామసభలను విజయ వంతంగా నిర్వహించాలని గ్రామాల అభివృద్ధికి గ్రామాల ముఖ చిత్రం మారేలా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఈ గ్రామ సభల నిర్వహణకు సంబందించి ఆర్డిఓలు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, ప్రత్యేక అధికారులతో గ్రామ సభల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామ సభలను నిర్వహించి ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపించడానికి గ్రామాలలో అభివృద్ధి పటిష్టంగా జరగాలన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద గ్రామంలో మౌలిక సదుపాయం కల్పించాలన్న ఉద్దేశంతో జాబ్ కార్డ్ కలిగిన వారికి 100 రోజుల పని దినాలు కల్పించడంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాలలో కనీస సదుపాయాల్లో భాగంగా రక్షిత మంచినీటి సరఫరా కరెంట్ కనెక్షన్, మరుగుదొడ్ల సధుపాయం, డ్రైనేజ్ వ్యవస్థ, వీధి దీపాలు, సి సి రోడ్లు, పాఠశాలు, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సి సి రోడ్ల కనెక్టవిటీ ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్ళుటకు ప్రణాళికలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో నీటి సమస్య తీర్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలను ప్రతి నీటి బొట్టును కాపాడేందుకు అవసరమైన ప్రణాళికలను చేయాలన్నారు. ప్రతి గ్రామం స్వయం సమృద్ధి గ్రామంగా తయారవ్వడానికి ప్రణాళికల రూపకల్పన జరగాలన్నారు.

వరదయ్యపాలెం ఎస్సైగా మల్లిఖార్జున

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్యపాళెం పోలీస్ స్టేషన్ ఎస్సైగా గురువారం కె.ఆర్ మల్లిఖార్జున భాధ్యతలు చేపట్టారు. కడప తాలుకా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఆయనను, సాధారణ బదిలీలో భాగంగా ప్రభుత్వం ఇక్కడకు బదిలీ చేసింది. నూతనంగా ఉద్యోగ భాద్యతలు చేపట్టిన ఎస్ఐ మల్లిఖార్జున మీడియా సమావేశంలో మాట్లా డుతూ ప్రజా క్షేమమే తన మొదటి కర్తవ్యంగా పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. పోలీసు వారి సూచనలు పాటిస్తూ, ప్రజలు కూడా పోలీసులకు తమ సహకారం అందించాలని ఆయన కోరారు. మండలంలో ఎక్కడ వివిధమైన సమస్యలు ఉన్నా, తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అసాంఘిక, కార్యకలాపాలు భంగాకు, బహిరంగ ప్రదేశా ల్లో మద్యం సేవించడం, లైంగిక వేధింపులు అవినీతి, అక్రమాలకు తావులేకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.

కాశీ విశ్వేశ్వర స్వామి వేలం పాటలు వాయిదా

విశాలాంధ్ర-చిత్తూరు: స్థానిక కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వనరులకు సంబంధించిన వేలం పాటలు వాయిదా వేసినట్లు పుంగనూరు గ్రూప్ టెంపుల్స్ ఈవో కమలాకర్ తెలిపారు గురువారం వేలం పాటలు నిర్వహించేందుకు స్థానిక కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వద్దకు అధికారులు వచ్చారు సర్వేనెంబర్ 156 లో 11 ఎకరాలందు కొంతమేర దురాక్రమణలకు గురైందని వాటిని సంరక్షించిన తర్వాతనే వేలం పాటలో వేయాలని గ్రామస్తులు పట్టడంతో అధికారులు వాయిదా వేసినట్లు తెలిపారు ఈ మేరకు ఆక్రమితదారులకు నోటీసులు పంపినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవారి సుప్రభాత సేవలో ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారిని ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఉదయం శ్రీవారి మేల్కొలుపు సేవైన సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ పవన్ కళ్యాణ్ కు, సహచర మంత్రులకు, రాష్ట్ర ప్రజలకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. మంచి సుపరిపాలన అందించడం ద్వారా ప్రజలకు మేలు కలగాలని స్వామి వారిని ప్రార్థించానన్నారు. టీటీడీలో అనేక అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ విచారణ సాగిస్తుందని తెలిపారు. నివేదిక ఆధారంగా తప్పు చేసింది ఎంత పెద్దవారైనా సరే శిక్ష పడేలా చేస్తామన్నారు.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పంచాయతి రాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి రాజేంద్రప్రసాద్

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పంచాయితీలకు మంచి రోజులు వచ్చాయని 13 వేల గ్రామ పంచాయితీలకు,150 మున్సిపాలిటీలకు సిఎం,డిప్యూటీ సిఎం లు 15 వందల కోట్లు విడుదల చేశారని తెలిపారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడుకి,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు నా కృతజ్ఞతలు. సిఎం చంద్రబాబుకు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులకు స్వామివారు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి చంద్రబాబు హయాంలో గ్రామాలకు మళ్ళీ స్వర్ణ యుగం వచ్చిందని రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. జన్మభూమి కార్యక్రమం ప్రారంభం సందర్భంగా 3.50 లక్షల గ్రామీణ ప్రజలు కనీస సౌకర్యాలు పొందుతారు.శ్రీ వారిని దర్శించుకున్న వారిలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ , విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎన్నారై గుత్తికొండ శ్రీనివాసరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి,ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య ,కొత్తపు మునిరెడ్డి ,ఉమ్మడి చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు చుక్కా ధనంజయ యాదవ్ ,సర్పంచ్ల సంఘం రాష్ట్ర కార్యదర్శి కుప్పాల మురలి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి గ్రామీణ సీఐగా రవినాయక్

విశాలాంధ్ర-(శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి గ్రామీణ సీఐగా రవి నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఈయన తిరుపతి సీఐడీ విభాగంలో పని చేసేవారు. ఇక్కడ సీఐగా పని చేస్తున్న అజయ్ కుమార్ ను వీఆర్‌కు పంపారు.

విధి నిర్వహణలో క్రమశిక్షణ లోపిస్తే

కఠిన చర్యలు

ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రవర్తనను సహించేది లేదు

పోలీసులకు ఎస్పీ సుబ్బరాయుడు వార్నింగ్

విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన ఏఎస్ఐ సస్పెన్షన్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: విధి నిర్వహణలో క్రమశిక్షణ లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వరదయ్యపాలెం ఏఎస్ఐ షణ్ముగంను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు శాఖలో క్రమశిక్షణ, జవాబుదారీతనం చాలా ముఖ్యమని, అది లోపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసులు నిర్లక్ష్య ధోరణికి చరమగీతం పాడాలని హితవు పలికారు. వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్‌గా ఏఎస్ఐ షణ్ముఖం విధులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం రాత్రి గొడవలు కారణంగా రక్త గాయంతో స్టేషన్ కి వచ్చిన వ్యక్తిని విచారించి తగు చర్యలు తీసుకోవడంలో ఏఎస్ఐ విఫలమయ్యా రని, ఈ కారణంగా ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. బాధితుడు ఆదివారం రాత్రి 11 గంటలకు ఫిర్యాదు చేయుటకు వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్‌కు రాగా ఏఎస్ఐ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చినట్లు తెలిందని, బాధితుని నుంచి పిర్యాదు స్వీకరించి విచారణ జరపకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిం చారని, మానవత్వాన్ని మరిచి తన విధులు నిర్వర్తించడంలో విఫలమ య్యారని ఎస్పీ వెల్లడించారు. అలాగే ఈ విషయాన్నిపై అధికారు లకు తెలియకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సదరు ఏఎస్ఐ సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని, పోలీస్ సిబ్బంది విధులలో నిర్లక్ష్య ధోరణిని విడనాడి బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు.

ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : కాకినాడకు చెందిన ప్రసన్న కోట విరూపా పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ బుధవారం రాత్రి శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.1,00, 01,116/- విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కును దాత తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలోఅదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలలో వివిధ ప్రత్యేక దర్శనాలు రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా పలు శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు టిటిడి రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో స్వామివారి వాహనసేవలు వీక్షించేందుకు సామాన్య భక్తులు సాధారణం కంటే అధికంగా విచ్చేస్తారు. కావున వారికి సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను టిటిడి రద్దు చేసింది. ఇందులో భాగంగా అక్టోబరు 3 (అంకురార్పణం) నుండి 12వ తేదీ (చక్రస్నానం) వరకు ప్రతి రోజు వయో వృద్ధులు, దివ్యాంగులు, సం౹౹ లోపు చిన్న పిల్లల తల్లిదండ్రులకు టిటిడి రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖు లకు మాత్రమే టిటిడి పరిమితం చేసింది. భక్తులు ఈ విష యాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరుతున్నది.

మెగాస్టార్‌కు ముక్కంటి ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి తన జన్మదినం పురస్కరించుకుని గురువారం తిరుమల శ్రీవా రి దర్శనం కోసం వచ్చిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్య దర్శి కోలా ఆనంద్ రేణిగుంట విమానాశ్రయంలో కలసి శ్రీకాళ హస్తీ శ్వరస్వామి తీర్థ ప్రసా దాలు అందజేశారు. అంతకు ముని పు ముక్కంటి శేషవస్త్రం, కలంకారీ వస్త్రంతో సన్మానించి జ్ఞాపిక, అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీసిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బివి శ్రీనివాసులు

విశాలాంధ్ర-సత్యవేడు:సత్యవేడు శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా బివి శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం కొలువు తీరడంతో వివిధ శాఖల్లో అధికారుల బదిలీలకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా పోలీస్ శాఖలోనూ బదిలీల ప్రక్రియ కొనసాగుతో ంది.ఈ నేపథ్యంలో తిరుపతి పోలీసు కమాండ్ కంట్రోల్ విభాగంలో సీఐగా పనిచేస్తున్న బివి శ్రీనివాసులను శ్రీసిటీ సర్కిల్ ఇన్స్పెక్టర్గా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నియమించారు.ఈ క్రమంలో శ్రీసిటీ సీఐగా బివి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టడం జరిగింది.అయితే గతంలో బివి శ్రీనివాసులు సత్యవేడు ఎస్ఐగా,సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేశారు.

ప్రతి రోజూ నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించండి : కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: నగర ప్రజలకు త్రాగునీరు అంది చే అన్ని ట్యాంకుల్లో నీటి సాంద్రత పరీక్షలు ప్రతిరోజు తప్పకుండా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. గురువారం సాయంత్రం మంగళం వద్ద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫిల్టర్ హౌస్ ను ఇంజి నీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. నీరు ఎలా ఫిల్టర్ చేస్తున్నారు? ఎన్ని రకాల పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన నీరు అందించాలని అన్నారు. ఇందు కోసం అన్ని రకాల నీటి సాంద్రత పరీక్షలు నిర్వహిం చాలని అన్నారు. అన్ని పరీక్షల రిపోర్టులు పక్కాగా నమోదు చేయాలని, తనకు ప్రతిరోజు వ్యాట్సాప్ మెసేజ్ చేయాలని అన్నారు. నగర ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా, ఎక్కడ నీరు వృధా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో ఎక్కడ కూడా వాటర్ పైపులు, మురుగునీటి పైప్ లైన్లు కలవకుండా నీటి కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మత్తులు వెంటనే సిబ్బంది అప్రమత్తమై పూర్తి చేయాలని అన్నారు. అలాగే నగరంలోని ప్రధాన కాలువల్లో జరుగుతున్న సిల్ట్ తొలగింపు పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ నెలాఖరు లోపు సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరిం టెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ వెంకట్రామి రెడ్డి, డి.ఈ.లు సంజయ్ కుమార్, మహేష్, తదితరులు ఉన్నారు.